# వల్మిడి ఆలయంలో పూజా ద్రవ్యాలకు వేలం

### బహిరంగ వేలం ద్వారా సమకూరిన రూ.6.40లక్షలు


వల్మిడి దేవస్థానంలో వేలం పాట నిర్వహిస్తున్న దేవస్థాన ఈవో లక్ష్మీప్రసన్న, అధికారులు

పాలకుర్తి, డిసెంబర్ 14 : ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన వల్మిడిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం కొబ్బరికాయలు, పూజా ద్రవ్యములు, లడ్డు, పులిహోర ప్రసాదం, అమ్ముకొను హక్కుకు గురువారం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.6లక్షల40వేలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. కొబ్బరికాయలు, పూజా ద్రవ్యములు అమ్ముకునే వేలం పాట ద్వారా రూ.3లక్షల11వేలు, లడ్డు పులిహోర ప్రసాదం అమ్ముకొను హక్కుకు రూ.3లక్షల29వేలకు పాటను వల్మిడికి చెందిన తాళ్ల సోమనారాయణ హక్కు దక్కించుకున్నారు. కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, క్యాంటీన్ నడుపుకొని హక్కుకు ఎవరు షెడ్యూలు కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. వీటికి మళ్లీ వేలం వివరాలను త్వరలో తెలుపుతామని ఆమె తెలిపారు. దేవాదాయ ధర్మాదాయశాఖ భువనగిరి డివిజన్ ఇన్‌స్పెక్టర్ బీ సుమతి, కొడవటూరు దేవాలయ ఈవో వంశీ, పాలకుర్తి దేవస్థాన ధర్మకర్త కోడూరు నరసింహారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### హుండీ ఆదాయం రూ.1.87లక్షలు

వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,87,802 వచ్చినట్లు దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. 2023 సెప్టెంబర్ నుంచి 2023 డిసెంబర్14 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు 100రోజుల ఆదాయాన్ని గురువారం ఆలయంలో లెక్కించగా రూ.1,87,802 వచ్చినట్లు ఆమె తెలిపారు. దేవాదాయ ధర్మాదాయశాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ బీ సుమతి పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం చేపట్టగా లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధానికి ఒప్పుకోలేదని..

- 2017లో ఆమె కుమారుడిని హత్య చేసిన వ్యక్తి
- నేరస్తుడికి జీవితఖైదు విధించిన కోర్టు

వరంగల్ లీగల్, డిసెంబర్ 14 : వివాహేతర సంబంధానికి నిరాకరించిందనే కోపంతో ఆమె కుమారుడిని హత్య చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సత్యేంద్ర గురువారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ లేబర్ కాలనీకి చెందిన చింతల మధు, కడారి రాజేశ్ పక్కపక్కనే నివాసముండేవారు. కాగా, రాజేశ్ భార్య రాధికపై కన్నేసిన మధు తనతో వివాహేతర సంబంధం నెరపాలంటూ ఆమెను వేధించేవాడు. రాధిక నిరాకరించడంతో కోపంతో ఆమె 8 సంవత్సరాల కుమారుడు వినయ్‌ను 19-7-2017లో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి హత్య చేశాడు. ఈ హత్యను బాలుడి తండ్రే చేశాడని నమ్మించడానికి నకిలీ ఉత్తరాన్ని కూడా సృష్టించాడు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన మిల్స్‌కాలనీ పోలీసులు విచారణ ప్రారంభించారు. అప్పటి ఏసీపీ తిరుమల్ విచారణలో నిందితుడు చింతల మధు తన నేరాన్ని అంగీకరించాడు. బాలుడిని చంపి ఆ నేరాన్ని అతడి తండ్రి పైనే మోపితే రాజేశ్ జైలుకెళ్తాడని, రాధిక తనకు దక్కుతుందన్న దురాశతో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిపై మోపిన నేరం రుజువవడంతో న్యాయమూర్తి మధుకు జీవితకాల జైలుశిక్షతో పాటు రూ.6వేల జరిమానా విధించారు. ఈ కేసులో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ ప్రతాప్ సాక్షులను ప్రవేశపెట్టగా, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోకిల సత్యనారాయణ గౌడ్ వాదనలు వినిపించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 14: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ హెచ్చరించారు. గురువారం కేఎంసీలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కేఎంసీ ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, కళాశాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతపై దాడికి యత్నం

- తృటిలో తప్పించుకున్న యుగేంద్రాచారి
- ధ్వంసమైన కారు..
- కాంగ్రెస్ నేతలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు


కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించగా ధ్వంసమైన కారు

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సోషల్ మీడియా వింగ్ ఇన్‌చార్జి పూసాల యుగేంద్రాచారిపై కొందరు వ్యక్తులు దాడికి విఫల ప్రయత్నం చేశారు. ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా ధ్వంసమైంది. ఈ విషయమై యుగేంద్రచారి గురువారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి గ్రామానికి చెందిన పూసాల యుగేంద్రాచారి బీఆర్ఎస్‌లో చురుకైన నాయకుడిగా, సోషల్ మీడియా వింగ్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వీరాభిమాని అయిన యుగేంద్రాచారి ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో చురుకుగా పనిచేశారు. కాగా బుధవారం రాత్రి సుమారు 7గంటలకు బీఆర్ఎస్ ఆఫీసు నుంచి యుగేంద్రాచారి, గణపురం పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావులు కారులో పరకాల వైపునకు వెళ్తుండగా కుందూరుపల్లి సమీపంలో నలుగురు వ్యక్తులు ఎర్టిగా కారుతో ఓవర్‌టేక్ చేసి అడ్డగించారు. కారులో నుంచి కొట్టేందుకు ఏవో వస్తువులు తీస్తుండగా వెంటనే కారును భయంతో యుగేందర్ వెనక్కి తిప్పారు. ఈ క్రమంలో కారు ధ్వంసం కాగా, అదే స్పీడ్‌తో భూపాలపల్లికి చేరుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి సమాచారం అందించారు. గురువారం భూపాలపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో పాటు ఎస్పీని కాంగ్రెస్ నాయకుల దాడులను అరికట్టాలని చిట్యాల, టేకుమట్లలో జరిగిన ఘటనలను, యుగేంద్రాచారి దాడి ఘటనపై వివరించారు. యుగేంద్రచారిపై భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్‌తో పాటు మరో ముగ్గురు దాడికి ప్రయత్నించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని కోరారు.

### గంజాయి విక్రయిస్తున్న
## ఇద్దరు వ్యక్తుల అరెస్టు

ఖిలావరంగల్: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. శివనగర్ ఏసిరెడ్డినగర్‌కు చెందిన బైక్ మెకానిక్ మజ్జిగ సాయి(20), సింగిరెడ్డి రాహుల్(20) గంజాయి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం పోలీసులు తనిఖీ చేసి 3.50 కిలోల గంజాయి, 2 మొబైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మరో వ్యక్తి రాహుల్‌గుప్తా పరారీలో ఉన్నట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

గణపురం, డిసెంబర్ 14 : చెల్పూర్ కేటీపీపీ పాఠశాల విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగాల్లో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు. అండర్-14 విభాగంలో సాత్విక, మనస్విని, శివకాశి, అండర్-17 విభాగంలో ఏ త నుష్ ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను కేటీపీపీ సీఈ సిద్ధయ్య అభినందించారు.

# ముురుగు కాల్వలో మృత శిశువు


తొర్రూరు పెద్ద చెరువు సమీపంలో మురుగు కాల్వలో మృత శిశువు

తొర్రూరు, డిసెంబర్ 14: తల్లి పొత్తిళ్లలో నిద్రించాల్సిన ఆ పసికందు మురుగు కాలువలో మృతదేహమైంది. ఏ తల్లికి భారమైందో? కళ్లు కూడా పూర్తిగా తెరవకముందే మురుగు కాల్వలో ప్రాణాలు వదిలింది. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణం పెద్దచెరువు సమీపంలోని మురుగు కాల్వలో గురువారం మగ మృతశిశువు దొరికింది. మురుగు కాల్వలో పసికందు మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే మున్సిపల్ అధికారులతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. ఎవరైనా అబార్షన్ చేయించుకుని శిశువును కాల్వలో పడేసి వెళ్లారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. డీఎంహెచ్‌వో అంబరీశ్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, వైద్య, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శిశువు మృతదేహాన్ని పరిశీలించారు. అప్పుడే పుట్టిన మగ శిశువుగా గుర్తించారు. పోలీసులు శిశువు మృతదేహానికి పంచనామా చేసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ కొమ్ము దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంజీనాయక్ తెలిపారు. కాల్వలో ఎవరు మృతదేహాన్ని పడేశారు? ఏ దవాఖానలో శిశువు జన్మించింది?ఎవరు ప్రసవం చేశా రు? అనే కోణంలో దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

### శిశువు మృతిపై విచారణ


తొర్రూరు పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో మురుగు కాల్వలో అప్పుడే పుట్టిన మగ శిశువు మృతదేహాన్ని వదిలేసిన ఘటనపై వైద్యాధికారులు విచారణ చేపట్టారు. పలు ప్రైవేట్ దవాఖానలను సందర్శించి ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అర్హతలు లేని వారితో వైద్యం చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారి అంబరీశ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశమై ఘటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. గ్రామాల్లో గర్భిణుల వివరాలు సమగ్రంగా సేకరించాలని, ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. ఆధునిక సమాజంలో భ్రూణ హత్యలు జరగడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్ దవాఖానల్లో ప్రసవాల వివరాలను సక్రమంగా నమోదు చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మీరాజ్, జల్పిత, ప్రియాంక, నందన, సిబ్బంది, సీడీపీవో హైమావతి, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాథ బాలికలకు జబర్దస్త్ ఆర్టిస్టుల చేయూత

- నగదు, సైకిల్, దుస్తులు అందజేత
- మానవత్వం చాటుకున్న నూకరాజు, ఆసియా

లింగాలఘనపురం, డిసెంబర్ 14 : ఇద్దరు బాలికలు అనాథలుగా మార గా.. ఆ చిన్నారులకు చేయూతనందించి జబర్దస్త్ ఆర్టిస్టులు మానవత్వం చా టుకున్నారు. లింగాలఘనపురానికి చెం దిన అక్కాచెల్లెళ్లు నిఖిత, అఖిలకు ఆర్టిస్టులు నూకరాజు, ఆసియా గురువారం రూ.10వేల నగదు, సైకిల్, ఇద్దరికి దు స్తులు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఏదునూరి రజిత-శ్రీనివా స్ దంపతులకు నిఖిత, అఖిల కూతుళ్లుండగా అనారోగ్యంతో దంపతులిద్ద రూ మృతి చెందారు. నానమ్మ-తాత య్య యాదమ్మ-యాదగిరి, అమ్మ మ్మ లక్ష్మి కూడా మృతి చెందారు. అయితే, శ్రీనివాస్ పేర భూమి ఉండడంతో సీ ఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా ద్వారా వచ్చిన రూ.5లక్షలను కులపెద్ద లు బాలికల పేర బ్యాంకు లో డిపాజిట్ చేసి, బాలికల పెద్దమ్మ అ యిన దుర్గమ్మకు పోషణ బాధ్యతలను అప్పగించారు. ఈ విషయాలను వివరిస్తూ జూ న్ 17న నమస్తే తెలంగాణ దినపత్రిక లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. వి షయం తెలుసుకున్న జబర్దస్త్ ఆర్టిస్టులు నూకరాజు, ఆసియా అప్పటి నుంచి బాలికలను కలువాలనుకున్నా సమ యం కుదరకపోవడంతో కలువలే దు. ఈ క్రమంలో గురువారం వారు బాలికలకు చేయూతనందించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధా న కా ర్యదర్శి గవ్వల మల్లేశం, మాజీ మండ ల అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, నాయకులు బోయిని యాదగిరిస్వామి, గట్ట గ ల్ల శ్రీహరి, లింగాల వెంకటేశ్, మల్ల శ్రీ శైలం, కేమిడి కవిత వెంకటేశ్ , కేమిడి యాదగిరి, మోత్కుపల్లి ప్రభాకర్, గట్టగల్ల అనిల్, ఏదునూరి సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




Date 17/06/2023 నమస్తే తెలంగాణ
అనాథలకు అండగా నిలిచిన రైతుబీమా

అనాథ చిన్నారులకు ఆర్థికసాయం అందజేస్తున్న జబర్దస్త్ ఆర్టిస్టులు నూకరాజు, ఆసియా. నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనం